# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

## -శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాల

## చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి

## 41మంది రక్తదానం-175 మందికి వైద్య పరీక్షలు..

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా :**

రక్తదానం మహాధానమని ప్రతి ఒక్కరు రక్తదాన చేయాలని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు. కామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా కామిడి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఎస్ఎల్ఎంఎస్ హాస్పటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిభిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని వీరారెడ్డి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రక్తదానం ప్రాణాపాయ స్థితిలో మరికరి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ఈ శిబిరం లో 41 మంది రక్తదానం చేయగా, 175 మందికి వైద్య పరీక్ష్యాలు చేసి మందులు పంపిణీ చేశారు. ముడుచింతలపల్లి గ్రామానికి వీరారెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాం రవి, వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగరాజ్, మాజీ వార్డు సభ్యులు ర్యకాల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, నాయకులు మురళి గౌడ్, చెక్కల నర్సింలు, మురళి గౌడ్, వైద్యులు సర్ప రాజ్ ఖాన్, దివ్య రెడ్డి, వేణుగోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కాప్రా సర్కిల్ ఫోటో గ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడిగా సతీష్..

**తెలంగాణ వీణ, కాప్రా :**

కాప్రా సర్కిల్ ఫోటో గ్రఫీ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం చెక్రిపురం సిరి గార్డెన్ లో నిర్వహించిచారు,ఎన్నికల్లో 199 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోగా సతీశ్ ప్యానల్ కు 99 ఓట్ల భారీ మెజారిటీతొ గెలుపొందారు.అధ్యక్షలుగా సతీష్,ఉపాధ్యక్షుడుగా రాజు, ప్రధాన కార్యదర్శిగ నరేశ్, శివనారాయన జాయింట్ సెక్రటరీగా యాకయ్య విజయం సాధించారు, ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ కేవలం ఎలక్షన్ వరకు మాత్రమే వర్గాలుగా విడిపోయినప్పటికీ ఇకపై అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఒక కుటుంబ సభ్యుడిగా ఫోటో గ్రఫీ సంగం అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో రమణ శ్రీ, ప్రకాష్, ఆర్ టి రమేష్, సాయి కుమార్ గౌడ్, రవికుమార్ గౌడ్, దాస్, నాగేందర్, రవి, చిన్నా, మదన్, రాము గౌడ్, హరి, భాను చందర్, దశరథ్, గోపి, రాజు, మురళి, మధు, పరమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు






# గౌరవ డాక్టరేట్ను అందుకున్న పి.ఆర్. శ్రీనివాసన్

**తెలంగాణ వీణ/తార్నాక:**

ప్రముఖ ఎంటర్ప్యూనర్ పి.ఆర్. శ్రీనివాసన్ ఇటీవల యునైటెడ్ థియాలొజీకల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవాలను పురష్కరించుకుని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేసింది. ఇందులో భాగంగానే ఎంటర్ప్యూనర్షిప్,సృజనాత్మక రంగంలో సమాజ పురోభివృద్ధిని నడిపించే అవిష్కరణలు, సహకారం. అవకాశాలను సృష్టించడంపై శ్రీనివాసన్ చేస్తున్న విశేషమైన కృషిని, సేవలను గుర్తించి ఈయనకు గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేసింది. విశ్రాంత జడ్జి మధుసూదన్రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. దీపక్ ఫ్రాన్సిస్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తన సేవలను గుర్తించి డాక్టరేట్ను అందజేసిన థియాలొజికల్ యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటును నిలిపివేయాలని ఈఎస్ఐఐ హాస్పిటల్లో నిరసన చేసిన వైద్యులు

**తెలంగాణ వీణ/నాచారం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదీనంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఈఎస్ఐఐ హాస్పిటల్ను కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ ఐ సొసైటీ గా ఏర్పాటు చేయాలని కృట్ర చేస్తుందని హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మంగళవారం హాస్పిటల్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ జేఏసీ నాయకులు, సిబ్బంది పెద్ద ఎత్తున్న కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడారు. కేంద్రం ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటును వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదీనంలో ఉన్న ఈఎస్ఐని నిర్వీర్యం చేసే కృట్రను వెంటనే నిలిపివేయాలన్నారు. ఇప్పటికే కేంద్రం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగస్థుల వ్యతిరేక వైఖరిని విడనాడాలన్నారు. ఈ విషయంలో సీఎ రేవంత్ రెడ్డి కేంద్రం చేస్తున్న కృట్రలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహలూడ, శీనయ్య, డా. వెంకటేష్ బాబు, విక్టోరియా, ధన్ రామ్, కృష్ణ, డా. విజయ్కుమార్ గాలి. డా. అరుణ బాబు, డా. సుదర్శన్, డా. రాజన్న, డా. భానుతో పాటు పలువురు పాల్గొన్నారు.



# వేల గొంతులు, లక్ష డప్పుల సాంస్కృతిక ప్రదర్శనకు అంబేద్కర్ యువజన సంఘం మద్దతు.

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించతలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతులు భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలనీ మాదిగ సంఘాల నాయకులు పిలుపునిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం శాంతినగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మహా నగరంలో ఫిబ్రవరీ 7న ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి శాంతినగర్ అంబేద్కర్ యువజన సంఘం సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందన్నారు. సీఎం రేవంత్రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వెంటనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనీ శాంతినగర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎ భారీ బహిరంగ సభకు మాదిగలు, మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. అందుకోసం డివిజన్ల వారిగా మాదిగలందరినీ సమీకరించాలనీ నిర్ణయించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోల్కొండ వెంకటేష్, సాయి, శ్యామసుందర్, బొట్టు సురేష్, మల్లేష్, మహేందర్, ముత్యాల గీతాదయాకర్, గాయత్రి, మణెమ్మ, కుమార్ షాను తదితరులున్నారు.



# సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా జాన్ వెస్లీ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన రాజకీయ నాయకులు.

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణానికి చెందిన కామ్రేడ్ జె.జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నిక పట్ల బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రాజేందర్ సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. మంగమ్మ నాగభూషణ్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్.ఏ.రాజు పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్,కార్యదర్శి ఎస్.బాలరాజు మాజీ కౌన్సిలర్ లెనిన్ బి .ఎస్. రాజకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# పండుగ వాతావరణం లో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ

వడ్లకొండ పరుశురామ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**



పండుగ వాతావరణం లో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ జరిగిందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లకొండ పరశురాం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మింట్ కాంపౌండ్ వద్ద జరిగిన డైరీ ఆవిష్కరణ సందర్భంగా వడ్లకొండ పరశురాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమం కోసం తాను గత సంవత్సరాలుగా కృషి చేస్తున్నానన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తున్నానన్నారు. ఉద్యోగస్తులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు సులభంగా పరిష్కారం జరుగుతాయని వెల్లడించారు. డైరీ ఆవిష్కరణకు హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికలు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి.

**తెలంగాణ వీణా హైదరాబాద్**

మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పఢావో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా నిజామాబాద్ జిల్లా, అర్బన్ ప్రాజెక్ట్, మల్లారం సెక్టార్, జిల్లా పరిషత్ పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ సీత పుష్ప ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు, పాఠశాల యాజమాన్యం, ఐ సి డి ఎస్ సిబ్బంది బాబురావు అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు. సిడిపో మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత, ఆడపిల్లల చదువు, జెండరీ క్వాలిటీ, బాల్యవివాహాలు, ఆల్ హెల్ప్ లైన్ నంబర్స్ బాలికలు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వివరించారు.



# తెలంగాణ చరిత్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అంకం జయప్రకాశ్

**తెలంగాణ వీణ/తార్నాక:**



తెలంగాణ చరిత్ర కాంగ్రెసు (టి హెచ్ సి) ప్రధాన కార్యదర్శిగా అంకం జయప్రకాశ్, అధ్యక్షుడిగా విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ వెంకటరాజం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ అర్జున్ రావ్ కుతాడి, ప్రొఫెసర్ ఈ. సుధారాణి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ పి రామకృష్ణ, కోశాధికారిగా డాక్టర్ కిశోర్ లతో పాటు పదిహేను మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ ఏర్పాటుకు అనంతరం తెలంగాణ చరిత్రను ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించడంతో పాటు, భావి తరాలకు చరిత్రను అందించడం, చరిత్ర పరిశోధనలో భాగస్వాములను చేయడంలో టి హెచ్ సి కృషి చేస్తుంది.

